క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పూజలు



ఆనందగిరి మెట్టపై హోమం చేస్తున్న దృశ్యం

మందస: మండల కేంద్రంలోని ఆనందగిరి కొండపై శుక్రవారం ఆధ్యాత్మికత సంతరించుకుంది. కొండపై ఉన్న గంగాధర గరుడ గోవిందాలయంలో భక్తులు అందజేసిన విరాళాలతో నూతన లోహదేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హోమం, ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు జగదీష్, రవీంద్ర, పెద్దలు వడ్డి చంద్రశేఖరం, జల్లు కాశీచరణ్ దంపతులు, ఇప్పిలి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కిరణకుమారి

కవిటి: గ్రామ పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని సర్పంచ్ బెందాళం కిరణకుమారి అన్నారు. మండలంలోని డి.గొనపపుట్టుగ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చందాన పూర్ణ చంద్రుడు, వార్డు సభ్యుడు బదకల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సందర్శన



రామారావుకు స్వాగతం పలుకుతున్న ఈకో శ్రామిక్ యూనియన్

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్‌ను రైల్వే మెడికల్ డైరెక్టర్ డాక్టర్ డి.రామారావు శుక్రవారం సందర్శించారు. పలాస రైల్వే ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసి ప్రమోషన్‌పై మెడికల్ డైరెక్టర్‌గా వెళ్లిన అనంతరం, తొలిసారి పలాస రావడంతో ఆయనకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ పలాస బ్రాంచ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలాస రైల్వేస్టేషన్‌తో పాటు ఆస్పత్రిని పరిశీలించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.రామకృష్ణ, ఉమామహేశ్వరరావు, పీవీవీఎస్ రావు, మూర్తి, ఎ.రామకృష్ణ, మహావీర్, కమిలేష్, ఎల్వీరావు, బాలకృష్ణ, కృష్ణ, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ

టెక్కలి: మండలంలోని శాసనాం కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 210లో ఉన్న రోడ్డు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారు. రోడ్డుకు ఆనుకొని సిమెంట్ స్తంభాలు వేయడంతో గ్రామస్తులు నిలదీశారు. దీంతో రోడ్డు ఆక్రమణ పనులను మధ్యలో ఆపేశారు. దీనిపై గ్రామస్తులంతా సచివాలయం సర్వే అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



మాట్లాడుతున్న పాలిన శ్రీనివాసరావు

వజ్రపుకొత్తూరు: ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు ఉన్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గోవిందపురం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం జి.శరత్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిపోవడానికి కారణం నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, పీఎంసీ కమిటీ అధ్యక్షుడు పి.శోభన్, ఉపాధ్యాయులు ఆశాజ్యోతి, మహేష్, యువతరం సేవా సమితి అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు.

మద్దతు ధరపై సదస్సు రేపు

కాశీబుగ్గ: కాశీబుగ- అక్కుపల్లి రోడ్డులో గల లాస్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉద్దానం ప్రాంత జీడి రైతులు జీడి పిక్కల గిట్టుబాటు ధర కోసం సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉద్దానం ప్రాంతంలోని పలు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. పలాస మండలం మాకన్నపల్లి, నీలావతి, బొడ్డపాడు తదితర గ్రామాల్లో శుక్రవారం కరపత్రాలను పంచి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. బస్తా జీడి పిక్కల ధర రూ.16వేలు కావాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.



వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామంలో...



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు గ్రామంలో...

ప్రతి ఇంటినీ పలకరిస్తూ..!

- కొనసాగుతున్న జగనన్నే మా భవిష్యత్
- సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు

జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఇంటికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.



కవిటి: కొత్తపుట్టుగలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



టెక్కలి: రెడ్డికవీధిలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న దృశ్యం



మందస: మూలిపాడు గ్రామంలో...



కాశీబుగ్గ: టీచర్స్ కాలనీలో...



సోంపేటలోని పల్లివీధిలో...

మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్



జగతి పంచాయతీలో శతశాతం పూర్తి

కవిటి: అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమం జగతి పంచాయతీలో శతశాతం పూర్తయ్యింది. ఈ మేరకు గ్రామ గృహ సారథులు, వలంటీర్లు, నాయకులతో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. పంచాయతీలో విజయవంతంగా పూర్తి చేయడం ప్రశంసనీయమన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సచివాలయాల మండల కన్వీనర్ కె.ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జె.యుగంధర్, సర్పంచ్ పూడి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- జె.భైరిపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని డోలగోవిందపురం సచివాలయం పరిధి జె.భైరిపురం పంచాయతీ కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, నేరుగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ ఇండుగు అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ నేతలు ఇండుగు సీతారాం, గన్ని వైకుంఠరావు, బీన ఢిల్లీరావు, భైరవి సాహు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు తదితరులు

పలాస: మండలంలోని బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద శనివారం నిర్వహించనున్న సీపీఐఎంఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు మద్దిల మల్లేశ్వరరావు కోరారు. అమరవీరుల స్మారక భవనం వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 54 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీకి గొప్ప పోరాటాల చరిత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా అన్నిప్రాంతాల్లో ప్రజల కోసం పోరాటాలు చేస్తోందని తెలియజేశారు. చట్టసభల్లోనూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ అన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కుత్తం దుష్యంతు, పి.అప్పారావు, డి.శ్రీను, పి.కామేశ్వరరావు, యుగంధర్, కోటి, నందేటి చంద్రరావు తదితరలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పోస్టల్ సేవలు

- విశాఖ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ రాములు



మాట్లాడుతున్న విశాఖ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ రాములు

టెక్కలి: ప్రతి ఇంటికీ పోస్టల్ సేవలు మరింత చేరువయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది విధులు నిర్వహించాలని పోస్టల్ శాఖ విశాఖ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ వి.రాములు సూచించారు. స్థానిక హెడ్ పోస్టల్ కార్యాలయంలో టెక్కలి, సోంపేట సబ్ డివిజన్ పరిధిలో జీడీఎస్, బీపీఎం సిబ్బందితో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తపాల సేవలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ కుటుంబం పోస్టల్ సేవలను వినియోగించుకునేవిధంగా ఉత్తమ సేవలు అందజేయాలన్నారు. పోస్టల్ శాఖ ద్వారా పొదుపు, బీమా అంశాలతో పాటు ఆర్‌డీ, ఆర్‌పీఎల్ఐ (రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్), మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎంఎస్ఎస్‌సీ (మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్) డిపాజిట్ పథకం సేవలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికల కోసం ప్రత్యేకంగా కొనసాగిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకం, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.400లతో రూ.10 లక్షల ప్రమాద బీమా పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ వి.సత్యనారాయణ, ఏఎస్పీ ఇంద్రసేన, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీకాంత్, స్థానిక పోస్టుమాస్టర్ భానోజీరావు పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి’



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మందస: మేజరు పంచాయతీ మందసలో సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగ కార్యదర్శి శానాపతి కిషోర్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు సింధిరి జగన్నాథరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం అధికారులతో మందసలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జగనన్న కాలనీ వద్ద స్థలం బాగు చేయాలని కోరారు. ఈ స్థలాన్ని కొంతమంది పేదలకు పట్టాలు, ఇళ్లు ఇవ్వడానికి సాధ్యపడుతుందన్నారు. కొన్ని వీధుల్లో విద్యుత్ సమస్యలున్నాయన్నారు. కాలనీ బిల్లులు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ పరిధిలో కొన్ని స్థలాలను ఆక్రమించుకుంటున్నారని, వీటిపై దర్యాప్తు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో బి.వి.హరికృష్ణ, పార్టీ నాయకుడు సుగ్గు కోటి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం



పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఎం.తోటూరు సత్యసాయి ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు బోర కుమారీ, చినపాన జానీలు అగ్నివీర్‌లోని నావికా దళంకు సైనికులుగా ఎంపికయ్యారు. దీంతో వీరిని పాఠశాల ఆవరణలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాహుకారి కృష్ణమూర్తి, హెచ్ఎం కిరణ్‌కుమార్ లిమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

మందస: మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ సేనాపతి దివ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరవ్వనున్న కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

‘ప్రభుత్వ కాలేజీలో చేరండి’



విద్యార్థులతో అధ్యాపక బృందం సభ్యులు

నందిగాం: అన్ని సదుపాయాలు కలిగిన నందిగాం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు చేరాలని కాలేజీ అధ్యాపకులు కోరారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నందిగాంలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల తల్లిదండ్రులను అధ్యాపక బృందం శుక్రవారం కలిసి, కాలేజీలో చేర్పాలని కోరారు. అలాగే స్థానిక కోచింగ్ సెంటర్‌లో ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షుడు పినకాన వైకుంఠరావు, అధ్యాపకులు ప్రగడ వెంకటరావు, రాజేష్, దేవరాజు, చిరంజీవి, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

‘విత్తనాలు సిద్ధం చేయాలి’



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రానున్న ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలకు రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా మండలానికి అవసరమైన విత్తనాలు సిద్ధం చేయాలని మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు కోరారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్బీకేల ద్వారా వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతు భరోసా సాయం అందని రైతులను గుర్తించి మరలా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. మండల సీనియర్ వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, రైతులు దుక్క ఆనంద్, పిట్ట మామయ్య, బాగ మోహనరావు, రాంపత్ని చిట్టిబాబు, బర్రి బలరాంరెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, ఆశి పురుషోత్తమరెడ్డి, పొడుగు రమణ, వీఆర్వో రాజారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- కిష్టుపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కిష్టుపురం సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చేసిన మేలును తెలియజేశారు. అనంతరం స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల కో–ఆప్షన్ సభ్యులు రంజాన్ రాజుబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు బొడ్డు వెంకటరమణ, నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, కాల్ల సంజీవరావు, రెడ్డి లక్ష్మణ, దుబ్బ సింహాచలం, తలగాన గణపతి, రాంపాత్రుని శివారెడ్డి, ఎంపీటీసీలు బొడ్డు చెంచునాయుడు, చుక్క లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో కురమాన అప్పారావు అన్నారు. మండలంలోని బూర్జపాడు ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో అభివృద్ధి చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు అవసరమైన జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు ఎంతగానో సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలియజేశారు. రానున్న విద్యా సంవత్సరంలో మరింత మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్తు గంగయ్య, ఆర్‌వీఎం జేఈ అట్టాడ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఇచ్ఛాపురం: చలివేంద్ర ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు

కవిటి: మండలంలోని శిలగాం ప్రయాణికుల విశ్రాంతి భవనంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్‌తో కలిసి సర్పంచ్ కడియాల హేమలత చలివేంద్రంను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కడియాల బాబూరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఎండల తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తెలియజేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం, రోజువారీ బజారు కూడలి వద్ద చలివేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎస్.రమేష్, టీపీఎస్ సూర్యనారాయణ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వడదెబ్బపై అవగాహన అవసరం



అవగాహన ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రస్తుతం ఎండల దృష్ట్యా వడదెబ్బపై ప్రజలకు అవగాహన అవసరమని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ సూపర్‌వైజర్ చక్రధర్ అన్నారు. మండలంలోని పెద్దబొడ్డపాడులో వడదెబ్బ తగిలిన వ్యక్తికి అందించాల్సిన ప్రథమ చికిత్సపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ యశోద, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలాస విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జంట పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మరమ్మతుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుట్టు మిషన్లు పంపిణీ

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చినబడం క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్‌లో 8 నెలలుగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లతో పాటు కుట్టు మిషన్లను శుక్రవారం అందించారు. స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్ పాల్గొని ట్రైనింగ్ పూర్తి చేసిన వారందరికీ కుట్టు మిషన్లు బహూకరించారు. కార్యక్రమంలో బిషప్ కుమార్, పాస్టర్ సతీష్ కుమార్, జి.రాజు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన భవన నిర్మాణాలు

సోంపేట: మండలంలోని సచివాలయ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో బి.వెంకటరమణ, పంచాయతీ ఏఈ రమేష్‌లు ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. భవనాల నిర్మాణ దశలను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.